3

# పితరుల కాలము

## అబ్రాహాము పిలువబడినది మొదలు ఐగుప్తుకు వలసబోవువరకు, క్రీ.పూ. 1921-1706 (ఆది. 11:27-50)

**పరిచయం–హెబ్రీయుల పని.** – విమోచకుని గురించి గుప్తంగా చేయబడిన మొదటి వాగ్దానం (ఆది. 3:15) మానవ జాతికొక ఆశాకిరణంగా నిలిచిందని మనం చూచాం. అవినీతి దాపురించి దానివల్ల కలిగిన జల ప్రళయం ఆశను పూర్తిగా కూల్చివేసింది. జల ప్రళయం తరువాత కూడా ఆకాశం మేఘావృత్తమైంది. ఆరంభ కాలాన నైలు, యూఫ్రటీస్ ప్రాంతాల సామ్రాజ్యాలు నాగరికత ఆచారం లేని విగ్రహారాధన కేంద్రాలుగా మారాయి. అద్వితీయ సత్యదేవుని కొరకు ఎవడో, ఎక్కడో నిలిచినవాడైయుండాలి, లేకుంటే మానవ జాతి నిరీక్షణలేనంతగా నశించి పోనైయుంది. అది హెబ్రీయుల ఉన్నతమైన పనియైయుంది. తాత్కాలికంగా, దేవుడు హాము, యాపెతు వంశముల వెంట వెళ్లాడు. ఆయన సెమిటిక్ వంశంతో కూడా కల్దీయుల వంశములోని ఒక ఒంటరి కుటుంబాన్ని రక్షింప వెళ్లాడు. దేవుని గూర్చిన జ్ఞానాన్ని సజీవంగా నిలిపి, కడకు వాగ్దానం చేయబడిన "సంతతి" మూలంగా వంశములన్నింటిని తిరిగి దేవుని సహవాసానికి తీసికొని రావాలనేది దేవుని ఉద్దేశమైయుంది. కేవలం కొంతమంది మాత్రమే తాకబడియుండగా, అప్పటివరకు దృష్టి మనుష్యుల మీద కాక సంఘటనలమీద నిలుపబడినట్లుంది. శతాబ్దాలను కొలవడానికి వేయబడిన అడుగులతో పవిత్రమైన చరిత్రకారుడు ప్రాముఖ్యమైన సంఘటనలనే శిఖరాగ్రంనుండి శిఖరాగ్రమునకు దాటుకుంటూ వెళ్లతాడు. ఈ విషయం నుండి, దృష్టి జనులమీద కేంద్రీకృతమౌతుంది. చరిత్రలోని ప్రధాన ప్రవాహము హెబ్రీ వంశాన్ని ఒక్క జాతిగా చేసి నిండుగా ప్రవహింపనారంభించింది. ఈ కాలపు చరిత్ర యాత్రికులైయున్న నలుగురు గొప్ప హెబ్రీ పితరులను, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు అనువారిని వెంబడిస్తుంది.

### I. అబ్రాహాము జీవితము. (ఆది. 11:27-25:10.)

"విశ్వాసులకు తండ్రిగా" అబ్రాహాము, హెబ్రీ వంశానికి కర్తయై, గొప్ప వ్యక్తులలో ఒకడైయున్నాడు. అతని జీవితం సహజంగా రెండు భాగాలుగా విభజింపబడుతుంది, అంటే, (1) సంచారాలు, (2) హెబ్రోనులో స్థిర నివాసం ఏర్పరచుకొనడం.

**1. సంచారాలు.** – ఎ. తొలి గృహము. – ఆసియా నాగరికతకు మొదటి స్థానముగానున్న

దిగువ యూఫ్రటీస్ పై, ఊరు అనే చోట అబ్రాహాము స్థానికుడైయున్నాడు. అది మొదటిలో హాము లేక టురేనీయులకు చెందిందైయున్నా, విజయంవలన సెమిటిక్‌గా మారింది. స్పష్టంగా, అది విగ్రహారాధనకు సంబంధించినదే (ఆది. 11:31; యెహోషువ 24:2లను పోల్చి చూడు).

**బి. పిలుపు, నిబంధన** (ఆది. 12:1–3). – తన దేశమును, బంధు జనమును, తండ్రి యింటిని విడిచి, తాను యింకా తెలిసికొనవలసిన దేశానికి ప్రయాణం కమ్మని అతడు పిలువబడ్డాడు. మతపరంగా, పతనం వద్దనుండి ఈ పిలుపును, దాని పర్యవసానమును, చాలా ప్రముఖమైన సంఘటనలు ఉన్నాయి. అది నాల్గు వాగ్దానాలతో కూడియుంది: (1) హెబ్రీ లేక యూదా జనులతో కూడిన గొప్ప జనాంగము. (2) గొప్ప పేరు. వారు జీవించిన దినాల్లో ప్రపంచపు అంచనాల ప్రకారం నిమ్రోదులు, ఫరోలు, కైసరులు విశాలమైన భూ భాగాన్ని ఆక్రమించారు, గాని చరిత్రలో చెరగని గుర్తు నిలిపిన వాడుగాని, అంత ప్రముఖమైనవాడుగాని వారిలో ఎవడూ లేకపోయాడు, మరియు అతని భావాలు అతని సంతతి వారిమీద ముద్రగా వేయలేకపోయాడు. విశ్వాసులకు తండ్రిగా మూడు మతాలు: యూదా, క్రైస్తవ, మహమ్మదీయ మతాలు అబ్రాహాము వైపు చూస్తాయి. (3) భూ వాగ్దానం; హెబ్రీయులు కనానును స్వాదీనపరచుకొనడంలో నెరవేర్చింది. (4) సకల జనులకు దీవెన; రెండువేల సంవత్సరాల తరువాత అది క్రీస్తులోను, లోక వ్యాప్తంగా సువార్త ప్రకటించడంలోను నెరవేర్చబడింది. ఇంకా విశాలమౌతున్న పరిధులలో, నెరవేర్చబడే విధానంలోనే అది యింకా ఉంది.

**సి. వలస పోవడం.** – ప్రత్యేకింపబడిన ఏ జాతీయ జీవితమైనా వలస పోవడంలో పాతుకుపోయి ఉంటుంది; అయితే వలస పోయేవి కొన్ని మాత్రమే మత సంబంధమైనవై యుంటాయి లేక హెబ్రీయులకు చెందినవాటివలె స్పష్టమైన చరిత్రలో దాగియుంటాయి. డెభై అయిదు ఏండ్ల ప్రాయంలో, దేశంతోను, బంధుజనంతోను తెగతెంపులు చేసుకొని, ఎక్కడికి వెళ్లాలో ఎరుగకయే బయలుదేరడమంటే, విశ్వాస వీరత్వం కాలవసి వస్తుంది. "విశ్వాసమును బట్టి ఆ పిలుపుకు లోబడి, … ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలు వెళ్లెను" (హెబ్రీ. 11:8). అలాటి వ్యక్తి నిరంతరముండే సంతతికి స్థాపకుడైయుండుటకు, దేవుని ఏకత్వము అనే గంభీరమైన సత్యమునకు అవకాశము కలిగించువాడై ఉండుటకును నిలుపబడ్డాడు.

తన తండ్రియైన తెరహుతోను, తండ్రిలేని తన సహోదరుని కుమారుడైన లోతుతోను, తన భార్యయైన శారాతోను యూఫ్రటీసు పైనున్న హారానుకు చేరుకున్నాడు. అక్కడ తెరహు మృతినొందాడు, అబ్రాహాము యింకను దైవికమైన పిలుపుకు లోబడియుండి, యూఫ్రటీస్ నది ప్రవహించు మార్గమునుండి కనానుకు బయలుదేరాడు. ఇప్పుడు తాను ఎరుగని దేశంలో, పరాయి వంశీయుల మధ్య అతడు నిలిచియున్నాడు. షెకెములో దేవుడు అతనికి ప్రత్యక్షమై తన నిబంధనను సరి క్రొత్తదిగా చేసి, "నీ సంతానమునకు ఈ దేశ మిచ్చెదనని" (ఆది. 12:7) వాగ్దానం చేశాడు. వలస సంపూర్తి చేయబడింది, చూపించనున్న దేశం యిదే.

కొన్ని సంవత్సరాలుగా అబ్రాహాము ఒక స్థలంనుండి మరో స్థలానికి తిరుగుతూ

ఉన్నాడు. అతడు (1) బేతేలులో, (2) దక్షణమున, (3) ఐగుప్తులో, (4) దక్షణమున, (5) బేతేలులో నివాసాలు ఏర్పరచుకొంటూ వచ్చాడు. ఇక్కడ అబ్రాహాము, లోతులు వేరైపోయారు; యొర్దాను లోయలోని సొదొమలో లోతు తన గుడారాన్ని వేసికొన్నాడు, సొదొమలోనే అతడు నిలిచిపోయాడు. (6) అబ్రాహాము దక్షణముగా హెబ్రోనుకు వెళ్లాడు. స్థిరమైన నివాసానికి యిది కేంద్రంగా మారింది. అయితే కడవరకు అతడు గుడారాలలోనే నివసించాడు. ప్రతి స్థలంలో అతడు బలిపీఠం కట్టాడు. గుడారము, బలిపీఠములనేవి అతని కనాను జీవితానికి విశేష లక్షణములైయున్నాయి.

**2. హెబ్రోనులో స్థిరపడిన జీవితం.** – ఈ కాలంలోని ప్రధాన సంఘటనలు: **ఎ. కల్దీయుల దండయాత్ర.** – ఎలామీయుల రాజవంశము కల్దీయను పాలిస్తుంది. నిశ్చయముతో కూడిన ఈ వంశము తమ యుద్ధ విజయాలను పశ్చిమమున యొర్దాను లోయవరకు నెట్టుకొంటూ వచ్చింది. యొర్దాను ప్రాంతంలో ఉన్న కొద్దిమంది రాజులు పన్నెండు సంవత్సరాలుగా ఆ కాడిని మోసి అటు తరువాత తిరుగుబాటు చేశారు. కదొర్లాయోమెరు ఆ తిరుగుబాటును అణచి, లోతుతో సహా, సొదొమ జనులను చెరగొనిపోయాడు. అబ్రాహాము తన యింటనున్న మూడువందల పదునెనిమిది మంది తర్ఫీదు చేయబడిన సైనికులతో కల్దీయుల యొక్క ఎలామీయుని తరిమి చెరగొని వారిని అతని చేతినుండి తప్పించాడు. ఆ తిరిగి వచ్చే సమయంలోనే వింతైన యాజక రాజగు మెల్కిసెదెకును అతడు కలిసికొని ఆశీర్వదింపబడతాడు, మరియు అబ్రాహాము అతనికి పదోవంతు అర్పిస్తాడు.

**బి. హాగరుతో వివాహము.** – వాగ్దానం చేయబడిన కుమారుడు కలుగకుండ సంవత్సరాలు గడిచిపోయాయి. అబ్రాహాము, శారాలు వయస్సు మళ్లినవారౌతున్నారు. శారా సలహాతో, హాగరు అనే ఆమె దాసిని అబ్రాహాము రెండవ భార్యగా స్వీకరిస్తాడు. అరేబీయులకు మూల పురుషుడుగా ఇష్మాయేలుకు ఆమె తల్లియౌతుంది.

**సి. సున్నతిని ఏర్పాటు చేయడం.** – అప్పటికి అబ్రాహాము తొంబై తొమ్మిది ఏండ్లవాడై యుంటాడు. శారా పది సంవత్సరాలు చిన్నది. వాగ్దానం చేయబడిన నిబంధన యింకను నెరవేర్చబడవలసియుంది: అది శారా ద్వారా నెరవేర్చబడాలి, ఆమెకు కుమారుడు లేడు. మరోసారి దేవుడు ప్రత్యక్షమై, రెండు గురుతులతో తన నిబంధనను తిరిగి క్రొత్తదిగా చేశాడు: (1) వారి పేర్లు, తొలిగా అబ్రాము (గొప్ప తండ్రి), మరియు శారాయి (జగడ గొండి) అనేవి అబ్రాహాము (జన సమూహామునకు తండ్రి), మరియు శారా (రాజ కుమారి) గా మార్చబడ్డారు; (2) నిబంధన జనులకు సున్నతి తర తరములకు జరుగవలసిన కార్యంగా యివ్వబడింది.

**డి. సొదొమ నాశనము.** – యొర్దాను మైదానపు పట్టణాల చెడు నడత అంతర్భాగం లోనికి దిగి, ఆ చుట్టుపట్లనున్న జనములు అందులో దిగబడిపోయారు. వారి నాశనాన్ని గూర్చి దేవుడు తీర్మానించి, ఆ విషయాన్ని అబ్రాహామునకు బయలుపరచాడు. అతని విజ్ఞాపన ఆ పట్టణాలను రక్షింప లేకపోయినా, లోతు మాత్రం సంపూర్ణంగా నశించిపోలేదు. సొదొమను దహించిన అగ్ని గంధకముల తుఫానును తాను చూడాలన్న అపేక్షను బట్టి లోతు యొక్క భార్య తన్ను కాపాడుకోలేకపోయినా, అగ్నిలోనుండి లాగిన కొరివిలా లోతు

బయటపడ్డాడు. లోతు సోయరుకు తప్పించుకొని పోయి, తన సొంత కుమార్తెలవలననే, హెబ్రీయులకు దీర్ఘకాలపు శత్రువులుగా నిలిచిన మోయాబీయులకును, అమ్మోనీయులకును తండ్రియయ్యాడు.

ఇ. జననము, ఇస్సాకును అర్పించడం – ఇప్పుడు అబ్రాహాము నూరేండ్లవాడు శారా తొంభై ఏండ్ల ప్రాయము గలది. ఇరవైయయిదు సంవత్సరాలు సంచరించుతూ, కని పెట్టిన తరువాత వాగ్దానపు నెరవేర్పు అనే వెలుగు ప్రకాశించింది. ఇస్సాకు అనే పేరుగల కుమారుని శారా కంటుంది. అయితే యింకను కఠోరమైన శోధన వారికొరకు వేచియుంది. స్వజనముపై మమకారాన్ని దేశాభిమానాన్ని అబ్రాహాము యొక్క విశ్వాసము జయించింది. తన సొంత గర్భఫలముపైనున్న మమకారాన్ని అది జయించుతుందా? తన చెవులకొక వింతైన వర్తమానం ఇలా వినిపిస్తుంది, "– నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీకు చెప్పబోవు పర్వతములలో ఒక దానిమీద దహన బలిగా అతని నర్పించుమని చెప్పెను" (ఆది. 22:2). అలాటి ఆజ్ఞ మన నైతిక స్వభావానికి విభ్రాంతిగా ఉంటుంది. బాధ్యతల సంఘర్షణగా అది గోచరిస్తుంది. అయితే అబ్రాహాముకు అది అలా లేదు. మానవ బలి సర్వ సాధారణం; ఆ కాలంలో అది అధికంగా ఉంది, అబ్రాహాముకు అది వింత కాదు. దానిని అతడు ఎరిగినట్టున్నాడు. అది పోరాటంగా మారలేదు. ఒకవైపు దేవుని పిలుపు, మరోవైపు ఇస్సాకునందలి అతని ప్రేమ మరియు వాగ్దాన నిబంధనయందలి అతని నిరీక్షణ అనే వాటిమధ్య అది యిరుకున పడియుంది. ఆ వాగ్దానానికి అతని ఆత్మ లంగరువలె స్టీలు కొక్కాలతో బిగించబడియుంది. మరొకమారు అతని విశ్వాసం విజయాన్ని రుచి చూచింది (హెబ్రీ. 11:17–19). అబ్రాహాముకున్న విశ్వాసము, అనుభవము అనేవి యిక్కడ శిఖరాగ్రమును చేరుకున్నాయి. అతని కుమారుడు రక్షింపబడ్డాడు; ఎందుకంటే, దేవుడు నిజంగా అతని బలినిగోరలేదు. అతనికి వివాహం జరిగింది, ఇస్సాకు కుమారులు తనచుట్టు పెరిగేలా ఆ పితరుడు (అబ్రాహాము) జీవించాడు. హెబ్రోను వద్ద మక్పెలా గుహలో, తన భార్యను పాతి పెట్టాడు. వాగ్దాన భూమిలో తాను యజమానిగా ఉన్న స్థలము అదే. కనానులో ఒక శతాబ్దం యాత్ర చేసిన తరువాత అక్కడే అతడు కూడా పాతిపెట్టబడతాడు.

లోకానికి అబ్రాహాములు బహు కొద్దిమంది (మాత్రమే) ఉన్నారు. లౌకికమైన లాభాలకోసం నిత్యత్వపు ఇక్కట్లలో పడిన లోతువంటివారు అనేకులున్నారు. ఉదయ కాలపు మంచువలె లోతును అతని సంతతివారును గతించిపోయారు; అబ్రాహాము అతని సంతతివారును లోకముయొక్క గతిని తీర్చి దిద్దారు.

## II. ఇస్సాకు యొక్క శీలము, జీవితము. (ఆది. 24:1-28:9.)

**1. ఇస్సాకు జీవితం యొక్క విశేష లక్షణము.** – ఇస్సాకు జీవిత చరిత్ర వెంటనే చెప్పబడింది. అతని జీవితం ఒక ప్రక్క తన తండ్రితోను, మరియొక వైపు అతని కుమారుడైన యాకోబుతోను పెనవేయబడింది. ఇస్సాకు జీవితం అబ్రాహామువైపు డెబ్బైయయిదు

సంవత్సరాలను, యాకోబు నూటా యిరవై సంవత్సరాలను ఆవరిస్తుంది. అతని జీవితంలో ముఖ్యమైన ప్రతి సంఘటన వారికి సంబంధించినదే. చారిత్రక వ్యక్తిగా అతడు వారి నేపథ్యంలో మిగిలిపోయాడు. అతడు తమ తల్లి జీవిత కాలంలో, ఆమె ప్రభావానికి లోనై శాంతిని కోరేవాడుగా సమర్పణకోసం తండ్రికి వశమయ్యాడు. అటుపిమ్మట, ఫిలిష్తీయులతో యుద్ధం చేయకుండ వారికి లోబడడం అతని భార్య ప్రాబల్యంవలన అయ్యుండవచ్చు. దక్షిణ దేశపు భాగమైయున్న హెబ్రోనులోనో లేక దానికి సమీపంలోనో నూట ఎనభై దీర్ఘ సంవత్సరాల జీవితం గతించిపోయింది. ఇస్సాకు అబ్రాహామువలె నల్లరాయివంటివాడు గాని, యాకోబువలె తటాలున పైకెగిరి పట్టుకునే అనుభవం గలవాడు కాడు. వాగ్దాన పుత్రుడుగా, వాగ్దాన నిబంధనకు వారసుడుగా, ఈ కాలంలోని నలుగురు పితరుల మధ్య అతడు గౌరవపదమైన స్థానం కలిగి ఉన్నాడు. ఉన్నతమైన అబ్రాహాము విశ్వాసంలో అతడు నడిచాడు, అబ్రాహాముతో గల దేవుని నిబంధనను తిరిగి క్రొత్తదిగా చేయడానికిగాను దేవుడతనికి మాటిమాటికి ప్రత్యక్షమౌతాడు.

**2. అతని వివాహము, కుటుంబము.** – ఊరు అనే తమ సొంత గ్రామంనుండి హారానువరకు అబ్రాహాము సహోదరుడైన నాహోరు వెంటవచ్చినట్టయినా ఉండాలి లేదా కుటుంబపు వలసను తరువాత అనుసరించినవాడైనా అయ్యుండాలి. అక్కడే అతడు ఉండిపోయాడు. విగ్రహారాధికులైన కనానీయులతో ఎలాటి వివాహబంధమైన పెట్టుకొనడానికి భయపడినవాడై, హారానులో ఉన్న నాహోరు కుటుంబానికి తన నమ్మిన బంటును అబ్రాహాము పంపాడు. అక్కడనుండి బెతూయేలు కుమార్తెయైన రిబ్కాను తేగా, ఆమె ఇస్సాకునకు భార్యయు, ఏశావు, యాకోబు అనే కవల పిల్లలకు తల్లియునైయింది.

## III. యాకోబు చరిత్ర. (ఆది. 27:1-49:33.)

యాకోబు రెండు పేర్లకు, అతని శీలానికి సంబంధించిన రెండు ముఖ్యమైన దశలకు సంబంధించిన రెండు అధ్యాయాలున్నాయి. మొదటిది యాకోబు (స్థాన భ్రష్టునిగా చేసిన వాడు); రెండవ దానిలో అతడు ఇశ్రాయేలు (దేవుని రాజ కుమారుడు)గా రూపొందుతాడు. విభజన రేఖవద్ద పెనూయేలు దేవుని దూతతో పోరాడి ఓడింపబడ్డాడు, జయమొందాడు, క్రైస్తవుని మార్పుకు ఏ యితర పితరుని జీవితం కూడా పోలికగా కన్పించదు. మొదటినుంచి చివరివరకు ఇతరులు నమ్మకమైన జీవితాన్ని గడిపారు. యువరాజైన ఇశ్రాయేలు మాత్రం స్థాన భ్రష్టునిగా చేసిన యాకోబు కంటే ఒక భిన్నమైన వ్యక్తిగా కన్పిస్తాడు.

**1. స్థానం పుచ్చుకొన్న యాకోబు** (ఆది. 27:1–32:32). – **ఎ. అతని పేరు.** – అతని పుట్టుకలో జరిగిన ఒక సంఘటననుబట్టి, అతనికి యాకోబు అను పేరు పెట్టబడింది: మడిమెను పట్టుకొనినవాడు, తట్టుకొని పడునట్లు చేయువాడు, భ్రష్టునిగా చేయువాడు. అతడు చిన్నవాడైనా, ఎన్నుకొనబడిన లైను మరియు నిబంధన యాకోబు ద్వారా వచ్చేవి గనుక, అతని జన్మ సమయంలో, "పెద్దవాడు చిన్నవానికి దాసుడగును" అని ప్రవచింప బడింది (ఆది. 25:23).

**బి. జన్మ హక్కును చేజిక్కించుకొనుట.** – ఏశావు వేటగాడు; యాకోబు "సాధువు"

తోటమాలి. ఏశావు వేటనుంచి అలసివచ్చాడు, యాకోబు చేసిన వంటకానికి తన జన్మ హక్కును బేరానికి పెట్టాడు. తనకున్న ఆశీర్వాదాన్ని ఈ విధంగా క్షణికమైన అనుభవంకోసం వదులుకుంటాడు. ఇలాంటి నడత కలిగినవాడు ఒక ఆత్మోన్నతమైన మత స్థాపనకు గాని నిలకడగా ఉండదగ్గ జాతిని స్థాపించడానికి గాను అర్హుడు కాదు. సాధువైన యాకోబు జన్మ హక్కునకునూ, నిబంధన వాగ్దానాలకునూ విలువ కట్టి, వాటిని ఆకలిగొన్న తన సోదరునినుండి పొందాడు.

**సి. అపహరించిన దీవెనయనబడింది.** – సంవత్సరాలు గడిచాయి. పితరుల దీవెనను ప్రసాదించడానికి వృద్ధుడైన ఇస్సాకుకు సమయం ఆసన్నమయింది. ఆ బాలుర జన్మ సమయంలో ప్రకటింపబడిన దైవ ఉద్దేశానికి భిన్నంగా, ఆ దీవెనను ఏశావుకు ప్రసాదించడానికి అతడు తీర్మానించుకున్నాడు. అయితే, రిబ్కా నిద్రపోలేదు. ఆమె ఒక పన్నాగం పన్నింది, యాకోబు తన పేరుకు తగినట్టు ఉండి, ఆమె పన్నాగం ప్రకారం నడిపింపబడ్డాడు. ఆ ఏర్పాటు విజయవంతమయ్యింది. మంద దృష్టిగల ఇస్సాకు, హాజరుకాని ఏశావులు చతురంగా మోసగింపబడ్డారు. పితరుని యొక్క ప్రధానమైన దీవెనలు యాకోబు తలమీదికి ఒరిగాయి.

**డి. హారానుకు పారిపోవడం.** – ఫలితంగా తండ్రి, తల్లి, అన్న యొద్దనుండి యాకోబు వేరు చేయబడ్డాడు. ఏశావు అతని చంప వెదకుతున్నాడు. రిబ్కా యొక్క సలహా మేరకు, హారానులో తన బంధు జనుల మధ్య భార్యను వెదకుకొనేలా ఇస్సాకు యాకోబును పంపుతాడు. అది దుఃఖకరమైన అనుభవమే; – బాల్యపు ఆలోచనలు, స్వయం నీచత్వపు ఛాయలు, ఏశావు పగతీర్చుకునే దండము అతని వెనుక ఉన్నాయి. తనకు ముందు ఏముందో దేవునికి మాత్రమే తెలుసు. రాత్రి వచ్చింది. నక్షత్రాల క్రింద అతడు పరుండి యున్నాడు. పగటి ఆలోచనలు రాత్రి కలలో రూపు దిద్దుకున్నాయి. అతడు పూర్తిగా దేవుని విసర్జించలేదు; లేక అతడు దేవునిచేత విసర్జింపబడనూ లేదు. నిచ్చెన దర్శనములో అబ్రాహాము దేవుడు, ఇస్సాకు దేవుడు, నిబంధన దేవుడు, తన్ను తాను బయలుపరచుకొని, పారిపోతున్న పేద యాకోబుకు రానున్న ఏర్పాట్లను సరిక్రొత్తవిగా చేశాడు. భక్తితో భయము నొంది, క్రుంగిన యాకోబు ఉదయమున లేచి, ఒక రాతిని స్తంభముగా నిలిపి, బేతేల్, దేవుని యిల్లు అని పేరు పెట్టి, మరియు ప్రమాణం చేస్తూ యాకోబుకున్న వీలుతో, యెహోవా తనకు దేవుడైయుంటాడని చెప్పాడు.

**ఇ. హారాను వద్ద జీవిత విధానం.** – హారానులో యాకోబు తనతో సమానుని తన మామయైన లాబానునందు చూచాడు. తొలి చూపులోనే తాను ప్రేమలో పడిన రాహేలును అతడు తప్పక వివాహం చేసికొంటాడని ఎరిగిన లాబాను, తన మొదటి కుమార్తెయైన లేయాను పెండ్లాడునట్లు ఉచ్చు వేస్తాడు. స్వదేశంనుండి వెళ్లగొట్టబడిన స్థితిలో యిరవై సంవత్సరాలు గడిచిపోతాయి. చివరకు, ఎక్కువ ఆస్తిపాస్తులతోను, పెద్ద కుటుంబముతోను, పాత యింటికి గృహోన్ముఖుడౌతాడు. కనానుకు తూర్పు తీరానికి వచ్చేసరికి, తనను కలిసికొనడానికి ఏశావు నాల్గువందల మందితో వస్తున్న వార్త అతడు వింటాడు. తన సొంత పాపములు, తన అన్నకున్న పగ అనే దండము మరోసారి అతని ముందు లేచి నిలుస్తుంది. అయోగ్యత, బలహీనత అనే భావంతో అతని ఆత్మ అతన్ని నలిపివేస్తుంది.

ఏశావును శాంతిపరచడానికి బహుమానం వెంట బహుమానం పంపాడు. యెబ్బోకు రేవును కుటుంబం దాటి వెళ్లింది. పెనూయేలులో యాకోబు ఒంటరిగా నిలిచిపోయాడు. విచిత్రమైన యెహోవా వర్తమానికునితో యాకోబు రాత్రియంతా పెనుగులాడాడు, చివరికి చీకటి అంతరించి, తెల్లవారనైయుంది. స్వేచ్ఛాపరుడైన యాకోబు లోబరచుకొంటాడు; అప్పుడు తాను ఆశించిన దీవెనను సంపాదించుకొన్న యాకోబు ఇశ్రాయేలుగా రూపొందుతాడు.

**2. రాజ కుమారుడైన ఇశ్రాయేలు.** – ఇక్కడనుండి యాకోబు ఒక నూతనమైన వ్యక్తి. సహోదరులు ఒకరినొకరు కలిసికొని శాంతిగా విడిపోతారు. చాలా కాలం తదుపరి తమ తండ్రిని పాతిపెట్టడానికి వారు కలిసికొంటారు. దేవుని పిలుపునుబట్టి, ఇశ్రాయేలు బేతేలునకు యాత్ర చేస్తాడు. బేత్లెహేమునొద్ద తన ప్రియమైన రాహేలు బెన్యామీను జన్మతో మృతినొందుతుంది. తమ ఆగ్రహమువలన అతని కుమారులు అతని ఆత్మను విసిగించు తారు. తన ప్రియమైన రాహేలు యొక్క ప్రియ కుమారుడైన యోసేపు తననుండి యిరవై సంవత్సరాలు దూరమౌతాడు. ఐగుప్తు యొక్క వింతైన ఏలిక బెన్యామీనును తన యొద్దకు తేవలసిందిగా ఆదేశిస్తాడు. ఇశ్రాయేలు అనుభవించిన ఈ అంధకారమంతటి లోను యెహోవా హస్తాన్ని అతడు పోనియ్యలేదు. ఈ కాలంలో, అతడు బలిపీఠమును కట్టి అబ్రాహాము ఇస్సాకుల నిబంధన దేవునికి అతడు ప్రార్థన చేస్తాడు. అతని శరీరముపై పరదేశ నివాసము, దుర్దశ, నిబంధన నిరీక్షణ వాటి పనిని జరిగించాయి. యాకోబు ఇశ్రాయేలుగా రూపొంది, సరిగా పరిపక్వమైన వయస్సుకు వచ్చి చేరుకున్నాడు. ఎట్టకేలకు మేఘాలు విడిపోయాయి. యోసేపు బెన్యామీనులు తిరిగి అతనికి అప్పగించబడ్డారు. ఐగుప్తులో అతని జీవితానికి అస్తమయం జరుగుతుంది, పురాతన హెబ్రోను సమాధిలో అతని ఎముకలు తన పితరులతో కూడ విశ్రమిస్తాయి.

## IV. **యోసేపు చరిత్ర. (ఆది. 37:1-50:26.)**

**పరిచయం.** – హెబ్రీ ప్రజలతో యోసేపుకున్న బాంధవ్యం అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు వ్యత్యాసంగా ఉంటుంది. నిబంధన జనులందరికి వారు పితరులు; తాను ఇశ్రాయేలు యొక్క పన్నిద్దరి కుమారులలో ఒక్కడు మాత్రమే, భవిష్యత్ జనాంగం ఇశ్రాయేలు అని పిలువబడుతుందే గాని, యోసేపు అని కాదు. యోసేపు నిబంధన జనులకు అధికారి కాదు. తన నిబంధనను సరి క్రొత్తదిగా చేయుటకు దేవుడు అతని పితరులకు ప్రత్యక్షమైనట్టు, ఆయన యోసేపునకు ప్రత్యక్షం కాదు. అయినా, అతడును అతని సహోదరులు పితరుల కాలానికి చెందినవారై, పితరులుగా చూపబడ్డారు (అపొ. 7:8, 9). యోసేపు కథ మనస్సు కరిగించేదిగా ఉంటుంది. మరియు అతని శీలము పాత నిబంధన చరిత్రలో అందరి కంటెను శ్రేష్ఠమైనదిగా దిద్దబడింది. పూర్వపు పితరుల శ్రేష్ఠమైన లక్షణాలను అతడు ఏకం చేస్తాడు: అబ్రాహామువంటి బలము, నిర్ణయం, ఇస్సాకువంటి ఓర్పు, సాధు స్వభావము, యాకోబు యొక్క సున్నితమైన ప్రేమ, వారందరిలోనున్న విశ్వాసము – అతన్లో ఉన్నాయి. అతని జీవితం రెండు అధ్యాయాలుగా విడదీయవచ్చు: (1) కనాను

దేశంలో అతని బాల్య దినాలు; (2) ఐగుప్తులో అతని మానవత్వం.

**1. కనానులో అతని బాల్య దినాలు.** – ఈ కాలంలోని సంభవాలు రెండు వాస్తవాలచే రూపు దిద్దబడ్డాయి, ఏవంటే:

**ఎ. అతని తండ్రి యొక్క పక్షపాతము.** – తన నిజమైన భార్యగా గుర్తించి, తాను తొలిగా ప్రేమించిన రాహేలుకు యాకోబు ముసలితనంలో పుట్టిన కుమారుడు యోసేపు. రెండవది, నిస్సందేహంగా, యోసేపు ప్రేమింపదగిన శీలముగలవాడైయున్నాడు. యాకోబు యొక్క మమకారము ఎన్నో విధాలుగా కనుపరచబడింది; అందులో గుర్తింపదగినది, రాజ కుమారులు మాత్రమే ధరించునట్టి విచిత్రమైన రంగుగల అంగీ–ఒక వేళ, జ్యేష్ఠత్వపు హక్కు అతనికి యివ్వబడుతుందని అది గురుతేమో. దానికి పర్యవసానం వెనువెంటనే అతని అన్నలు చూపిన అసూయలో ప్రత్యక్షమయ్యింది. అయితే అది యోసేపును పాడుచేయలేదనేది అతని స్వభావము యొక్క వింతైన బలమునకు నిదర్శనమైయుంటుంది. ఎందుకంటే, జీవితంలో మనకు లభించని వాటికంటే అధికమైన లోలత మనకున్న గుణాలను పాడుచేస్తుంది. అతని తండ్రి గుడారము బలహీనమైనప్పుడు అతడు దృఢమైన పద్ధతిని పెంచుకున్నాడా అనేది సందేహాస్పదం.

**బి. అతని అన్నల ద్వేషము.** – అది యోసేపు యొక్క రెండు కలలవల్ల అధికమయ్యింది. వారి పనలు తనకు సాష్టాంగపడడంలోను; రెండవ దానిలో సూర్య, చంద్రులు మరియు పదకొండు నక్షత్రాలు తనకు మ్రొక్కుతాయనేది – జ్యేష్ఠత్వం కొరకు అతడు ఎదురు చూస్తూన్నట్టు – వారికి మరింత రుజువుగా మారింది. అసూయ ద్వేషాన్ని పెంచుతుంది, మరియు ద్వేషము హత్యకు ఆరంభమవుతుంది. షెకెము ప్రాంతములో తమ మందవద్ద నున్న సహోదరుల దగ్గరకు హెబ్రోనులోనున్న వారి వంశపు గృహమునుండి యాకోబు యోసేపును పంపినప్పుడు వారికి అవకాశం లభిస్తుంది. "– ఇదిగో ఈ కలలు కనువాడు వచ్చుచున్నాడు; వీని చంపి యిక్కడనున్న ఒక గుంటలో పారవేసి, దుష్టమృగము వీని తినివేసెనని చెప్పుదుము, అప్పుడు వీని కలలేమగునో చూతము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి" (ఆది. 37:19, 20). అతని తండ్రి వద్దకు చేరుటకు, అతనికి సహాయము లభించేటట్లు గుంటలో వాని పడవేయవలెనని రూబేను వారికి చెప్పాడు. రూబేను లేని సమయంలో, యూదాయొక్క సలహానుసరించి, ఐగుప్తునకు వెళ్లే వర్తకులకు వారు యోసేపును అమ్మివేశారు. వారు ద్వేషించిన అంగీని, గొర్రెపిల్ల రక్తంలో ముంచి, దుష్ట మృగములకు యోసేపు ఆహారమైనట్లు వారు తమ తండ్రిని నమ్మించారు. నేరము, దుఃఖము అనే తెర ఆ కుటుంబ రంగంపై పడింది.

**2. ఐగుప్తులో అతని జీవిత కాలము.** – **ఎ. అతని బానిస జీవితం.** – ఫరో అంగ రక్షకులకు అధిపతియగు పోతీఫరుకు సేవకుడుగా ఉన్న అతడు, తన సామర్థ్యము నమ్మకములవల్ల త్వరలోనే తన యజమాని గృహానికి అధిపతి అయ్యాడు. అతనికున్న ఈ సామర్థ్యమే అతని వినాశనానికి కారణమయింది. పోతీఫరు భార్యవల్ల నింద వేయబడి అతడు చెరసాల పాలయ్యాడు.

**బి. చెరలో అతని జీవితం.** – యోసేపు నిరాశపడి కూర్చుండే మనిషికాదు. కటకటాల వెనుక సైతం ధైర్యంగా, పరోపకారిగా ఉన్నాడు. అతడు తిరిగి తన విశ్వాసాన్ని

నెలకొల్పుకున్నాడు. చెరసాలలో సాటి ఖైదీలిద్దరికి వాళ్ల కలల భావాన్ని చెప్పడంవల్ల, ఫరో కలలను గూర్చి వివరించడానికి అతడు పిలువబడ్డాడు. అది ఏకచ్ఛత్రాధిపత్యానికి రావడానికి ప్రథమ సోపానంగా మారింది.

**సి. రాజ్యాధికారానికి సంబంధించిన అతని జీవితం.** – ఐగుప్తుకు వైస్‌రాయిగా, పుష్కలంగా పండే ఏడు సంవత్సరాలలో, ఫరో కలలచే ముందుగా సూచింపబడిన ఏడేండ్ల కరవు నిమిత్తము యోసేపుచే ధాన్యం నిలువ చేయబడింది. పుష్కలపు పంట సంవత్సరాలు గతించిపోయి; కరవు కాలం వచ్చింది, వాటితో ధాన్యం కొరకు యోసేపు సహోదరులు వచ్చారు. ఇప్పుడు అతనికి అవకాశం లభించింది. వారిని అతడు విడిచి పెడతాడు, అయితే బెన్యామీనును వారు తీసికొని వచ్చేవరకు వారు తన ముఖము చూడకూడదని ఆజ్ఞాపిస్తాడు. బెన్యామీనును తన వద్దనుండి తొలిగింపబడడానికి వారి ముసలి తండ్రి ముందు అంగీకరించలేదు, అయితే ఆకలి ఆధిపత్యం చేసింది, కడకు ఆ చిన్నవాడిని యూదా హామీగా ఉన్నందున అంగీకరిస్తాడు. రెండవ సారి, బెన్యామీనుకు బదులు తాను బందీ అవడానికి యూదా అప్పగించుకుంటాడు. అప్పుడు యోసేపు తన్ను తాను తెలుపుకుంటాడు, వారి నేరాన్ని క్షమిస్తాడు, యాకోబు తేబడతాడు, నిబంధన ప్రజలు ఐగుప్తునకు రప్పింపబడడంతో ఆ కాలం ముగింపబడుతుంది. యోసేపు మృతినొంది ఐగుప్తులో పాతిపెట్టబడినప్పటికిని, నిబంధన వాగ్దానాలమీద అతనికి స్థిరమైన విశ్వాస మున్నట్టు మరణ సమయాన యివ్వబడిన అతని ఆనతి సూచిస్తుంది (ఆది. 50:24, 25).

యోసేపు శీలము విలక్షణమైంది. అతడు పెట్టదగిన అనేక పరీక్షలకు గురి అయ్యాడు: తండ్రికిగల పక్షపాతము, అసూయయు, తన అన్నలు చేసిన పూర్ణమైన హాని, అవినీతి కలిగిన స్త్రీ పలికిన వయ్యారపు మాటలు, దుష్కార్యం విషయంలో శిక్షను అనుభవించిన సద్గుణం, అధికారంలోనికి త్వరితంగా హెచ్చింపబడిన స్థితి, ప్రతి కీడుకు పగ తీర్చుకొనగలిగిన అవకాశము యివన్నీ అతని జీవితాన అనుభవ ప్రాముఖ్యాన్ని వహించాయి. ఇంతకన్న ఎక్కువగా శోధింపబడిన నరుడు ఎవ్వడూ లేడు; యింతకంటే విజేతకూడా ఎవడూ లేడనే చెప్పాలి. మానవ చరిత్రలో క్షమాబుద్ధికి అతడు గొప్ప ఉదాహరణయైయున్నాడు; అబ్రాహాము సహితం తన విశ్వాసంలో యింతటి ఘన విజయాన్ని ఒకే విధానంలో సాధించలేక పోయాడు. అలాటప్పుడు, "విశ్వాసులకు తండ్రిగా" యోసేపు గాక, అబ్రాహాము ఎందుకు ఘనత వహించాడు? ఎందుకంటే, "విశ్వాసపు యాననంలో" అతడు కొలంబస్ లాంటివాడు. అబ్రాహాము ఎరుగని సముద్రాల లోనికి, ఎరుగని భూభాగాల్లోనికి తన పయనాన్ని సాగించాడు. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు ఉండి, చూపిన వెలుగులో యోసేపు తన యాత్రను కొనసాగించాడు.

## V. యోబు గ్రంథం.

యోబు గ్రంథం ఈ కాలానికి చెందుతుంది. అది ఎన్నో శతాబ్దాల క్రితం రాయబడిందన్నది కాదు విషయం; కాని సంఘటనలు, దృశ్యాలు, దాని కూర్పు, దాని స్వరమంతా, పితరుల కాలంలా ఉంటుంది. యోబు తూర్పు దేశాలలో శక్తిగల ప్రధానుడై

యున్నాడు. తనకు కలిగిన ఆస్తిని, తన పిల్లలను పోగొట్టి, నీచమైన వ్యాధితో అతని బాధించడానికి దేవుడు అపవాదికి అనుమతినిస్తాడు.[1] అతని ఆదరించడానికి ముగ్గురు స్నేహితులు వస్తారు. యోబు, అతని ముగ్గురు స్నేహితులైన ఎలీఫజు, బిల్దాదు, జోఫరు, నిలిచి చూచే ఎలీహు, మరియు దేవుడైన యెహోవా మధ్య జరిగిన వాగ్వాదము గొప్ప కావ్యరూపంలో ఈ గ్రంథంలో పొందుపరచబడింది. యోబు తన యథార్థతను నిలుపుకుంటాడు, మరియు అతడు రెండంతల అభ్యుదయానికి పునరుద్ధరింపబడతాడు. పితరుల చరిత్రను ఈ గ్రంథం ఆదర్శవంతంగా చిత్రించింది. దీనికి చరిత్రాధారముంది, పద్యకావ్యపు వివరణలతోను, అలంకారాలతోను రచింపబడింది. నాటక సంబంధమైన (ఉద్దేశము కలిగించే) క్రమంలో సంఘటనల సంబంధము, అప్పటికప్పుడు మాట్లాడే మాటలకు చాల విస్తృతంగాను పద్యరూపంలోను ఉన్నాయనేది ఈ ఉద్దేశాన్ని సూచిస్తున్నాయి. కీడు అనే సమస్యకు సంబంధించిన వివాదాంశం ఆపదకు, ప్రవర్తనకుగల సంబంధం, ఉద్దేశం, చూడలేని దానియందు విశ్వాసాన్ని కలిగించడానికి నడిపించబడ్డారు.

## గమనిక. పితరుల కాలములోని కొన్ని విశేష లక్షణములు.

1. అది ఊరూరు తిరిగెడిది. – మెనెస్, నిమ్రోదు, అష్షూరువలె అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు పట్టణాల స్థాపకులు కారు, కాని ఒక వంశాన్ని, విశ్వాసాన్ని వారు స్థాపించారు. వారు గుడారములలో నివసించారు. వారు ఒక చోటునుండి మరియొక చోటుకు వెళ్లారు. అయితే వారు గురిలేని, చట్టంలేని సంచారులు కారు; వారు యాత్రికులు, దేవుని పిలుపుమేరకు వలస పోయినవారు, సర్వోత్కృష్టమైన ఉద్దేశంతో ప్రేరేపింపబడ్డారు.

2. అది పితరుల పాలన. – తండ్రి **(ఎ) కుటుంబానికి ఏలికయైయున్నాడు.** అతనికి జీవ మరణాల అధికారముంది (ఆది. 22:10; 28:24లను చూడు). **(బి) మిలిటరీ ప్రధానుడు.** మెసొపొతమియులకు వ్యతిరేకంగా అబ్రాహాము సైన్యాన్ని నడిపించాడు. **(సి) కుటుంబపు యాజకుడు.** అతడు బలిపీఠములను కట్టి కుటుంబము కొరకు బలులను అర్పిస్తుండేవాడు. **(డి) కుటుంబపు ప్రవక్త.** అతనికి, మరియు అతని ద్వారా దేవుడు తన చిత్తాన్ని తన ఉద్దేశాలను ప్రకటిస్తాడు.

3. దేవుని గూర్చిన భావనలు. – **(ఎ) దేవుని ఏకత్వాన్ని.** పితరులు స్థిరంగా చేపట్టారు. బహు దేవతారాధనయన్న జాడయేలేదు. **(బి) దేవుని వ్యక్తిత్వము.** సృష్టిలో దేవత్వాన్ని ఆరోపించే, ఐగుప్తులో అత్యధికముగా ఉన్న సృష్టి ఆరాధన వారి మధ్య లేనే లేదు. **(సి) దేవుని సార్వత్రికత్వం.** ఆయన సమస్త భూమికి దేవుడైయున్నాడు (ఆది. 18:25); అబ్రాహాముకు, ఇశ్రాయేలుకు ఎలాగో అలాగే ఆయన ఫరోకును దేవుడైయున్నాడు; ఆయన యొర్దాను మీద ఎలాగో అలాగే నైలు, యూఫ్రటీసులమీద కూడా ఏలికయైయున్నాడు. **(డి) దేవుని పరిశుద్ధత.** అన్య దేవతలననుసరించు చెడుగులచేత ఆయన ఎన్నడు ముఖ వికారము నొందినవాడు కాడు. సర్వలోకమునకు న్యాయాధిపతియైన వాడు సరియైన దానినే జరుపుతాడు (ఆది. 18:25).

4. ఆరాధనా రూపాలు. – అక్కడ గుడి గోపురాలు గాని, పండుగలు గాని లేవు;

సబ్బాతుల జాడలుగాని లేవు. అయితే మోషే ధర్మశాస్త్రం తన సృష్టినుండి విశ్రమించిన దేవునిపై ఏడవ దినపు విశ్రాంతిని ఆధారం చేస్తుంది, మరియు కాలాన్ని వారాలుగా విభజించిన జాడలున్నాయి (ఆది. 8:10–12). మోటైన బలిపీఠాలు, జంతు బలులు, అర్పింపబడిన జ్ఞాపక చిహ్నాలు, ప్రతిజ్ఞలు, యాత్రలు, ప్రార్థనలు, దశమ భాగాలు, మరియు సున్నతి వంటి, ఆచార విధానాలు ఉన్నాయి.

5. నాగరికత యొక్క దశ. – పితరులు ఒకచోటునుండి మరియొక చోటుకి సంచరించినవారైనా, వారు అనాగరికులు మాత్రంకారు. కల్దీయ, ఐగుప్తు యుగాలలోని ఆనాటి అత్యున్నత నాగరికతలో వారు సంబంధం కలిగియున్నారు. వారు గొర్రెలను కాచేవారైనా, వ్యవసాయం చేసేవారు. వారికి డబ్బు, ఆభరణాలున్నాయి; యూదాకు శిఖా ఉంగరముంది, మరియు యోసేపుకు రాజ వస్త్రాలున్నాయి; మరియు నైలు, యూఫ్రటీస్ లోయల ప్రాంతంలో వర్ధిల్లిన వ్రాత అనే కళతో పరిచయం లేకుండడం జరుగకపోవచ్చు.

6. నిబంధన యొక్క ప్రాధాన్యత. – పితరుల కాలానికి, హెబ్రీయుల చరిత్రకంతటికి అబ్రాహాముతో చేయబడిన నిబంధన మూలాధారమైయుంటుంది. కథ సంపూర్తిగా మానవత్వంతో కూడిందనేది నిస్సందేహం. అన్నీ సహజమైన ఉద్దేశాలే వలసలన్నిటిలోను, కుటుంబ, జాతీయ జీవితంలోను వాటి పాత్రను నిర్వహించాయి. వాటిని సృజించిన వాస్తవం, బలం నిబంధనయే. లోకంలో హెబ్రీయులను వ్యత్యాసమైన వారగునట్లు చేసింది అదే. వాగ్దాన భూమి కొరకు, దేశం కొరకు, సమస్త జనములను ఆశీర్వదించే “సంతానం” కొరకు వారు నిరంతరం ఎదురు చూచేలా చేసింది. తొలిగా కల్దీయలోని అబ్రాహాముకు చేయబడింది. అయిదు లేక ఆరు సార్లు కనానులో అది అతనికి స్థిరపరచబడింది, ఇస్సాకుకు అది సరి క్రొత్తదిగా చేయబడింది, యాకోబుకు తిరిగి చెప్పబడింది. యోసేపు తాను మృతినొందబోయే ఆనతి దానిపై నిలిపాడు; శతాబ్దాల తరువాత మండుచున్న పొద దగ్గర అది మోషేకు తిరిగి క్రొత్తదిగా చేయబడింది, సీనాయి వద్ద జాతీయ నిబంధనగా అది విస్తరింపజేయబడింది. ఒక మనిషి లేక జనము యొక్క శీలముపైయున్న విశ్వాసానికి, శక్తికి కొలతలేదు.

సూచన

[1]Dean had “suffered.”